
కథ

# నేనే రాజకీయ నాయకుడినైతే

- గండెల చంద్రశేఖర్




ప్రభుత్వ మనుసరిస్తున్న విద్యా వ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఆ రోజు ఒక విద్యార్థి సంఘం తరగతులను బహిష్కరించగా బి.ఎ. సెకండియర్ చదువుతున్న రాంపండు సైకిల్‌స్టాండ్ వద్దకెళ్లి తన సైకిల్ తీసుకుని ఇంటి దారి పట్టాడు. కాలేజీ నుండి రాంపండు ఇల్లు ఆరు కిలోమీటర్లుంటుంది.

మధ్యలో ఏదో బహిరంగ సభ జరుగుతున్న సందడి కన్పించడంతో తన సైకిల్ అటువేపు తిప్పాడు. వేదిక మీద వెనుకవేపు కట్టివున్న బానర్‌ను చూసి చదివాడు''...... ముస్లిం మైనారిటి రాజకీయ పార్టీ" అని రాసి ఉంది. కొంతసేపు ఆ రాజకీయ నాయకుల ఉపన్యాసాలు విని తిరిగి బయలుదేరాడు. పట్టణం మధ్యలో వున్న "పబ్లిక్ గార్డెన్స్" లో ఏదో కోలాహలం జరుగుతున్నది. దాని మీదుగానే రాంపండు తన ఇంటికి వెళ్లాల్సుంటుంది. "ఏంటా యీ కోలాహలం" అనుకుంటూ సైకిల్ దిగి స్టాండు వేసి లాక్ చేసి లోపలికి వెళ్లాడు రాంపండు. అక్కడొక హిందూ మతానికి సంబంధించిన రాజకీయ పార్టీ సభ జరుపుతున్నది. వారి మాటలు కూడ కొంతసేపు ఆలకించి, సైకిల్ తీసుకుని తిరిగి బయలుదేరాడు రాంపండు. ఒక ప్రముఖ కాలేజీ గ్రౌండ్స్ వద్ద బిసి, ఎస్‌సి, ఎస్.టి మైనార్టీల సదస్సు జరుగుతుంది. వారి ఉపన్యాసాలు కూడ కొంతసేపు విన్నాడు రాంపండు 'హుం" అంటూ గాఢంగా నిట్టూర్చి బయలుదేరాడు ఇంటికి.

దారిలో ఒక ఆడిటోరియం వుంటుంది. అక్కడ ఒక పార్టీ జెండాలు రెపరెపలాడుతున్నాయి.

ఇక వినే ఓపిక లేకపోయింది రాంపండుకి. సైకిల్ తొక్కుతున్నాడు. అతని



పందలో కారల్ మార్క్స్ చెప్పిన 'మతం' ఒక మత్తు మందువంటిది" అన్న మాటలే మెదులుతున్నాయి. ఇంతలో రాంపండు ఇల్లొచ్చేసింది.

రోజువారీ దినచర్య ప్రకారం సాయంత్రం ఐదున్నర గంటలకు స్నానం చేసి పది గంటల వరకు చదువు కుని భోంచేసి పడుకున్నాడు రాంపండు. వెల్లకిలా పడుకుని ఎదురుగా గోడకు పిన్ చేయబడిన" అంబేద్కర్" పటాన్ని చూశాడు "కుల, మతాల పునాదుల మీద ఒక జాతిని గాని, ఒక నీతిని గాని నిర్మించ లేరు" అన్న డా॥ బి.ఆర్. అంబేద్కర్ బోధనలు చెవుల్లో గింగురుమంటుండగా నిద్రలోకి జారుకున్నాడు.

"అశేష జనవాహినికి అభివాదాలు. ఈ రోజు ఎంతో సుదినం ఎందుకంటే సన్మానాలంటే అసలిష్టం లేని రాంపండు గారు ఈ రోజు మన పట్టణ వాసులందరమూ, ఆయన చేసిన సంఘ సంస్కరణలను గుర్తించి ప్రభుత్వం ఆయనకు జాతిరత్న బిరుదునిచ్చిన సందర్భాన్ని పురస్కరించుకొని, సన్మానం చేస్తామనగానే అంగీకరించడం నిజంగా మనకు సుదినమే. మరి మీకు "జాతిరత్న" శ్రీరాంపండు గారిని తమ అమూల్య సందేశమివ్వాల్సిందిగా కోరుతున్నాను". అంటూ ముగించారు. నగర మేయర్ హనరాధరావుగారు.

నడియవస్కుడైన రాంపండుగారు హుందాగా నడుచుకుంటూ మైక్ ముందుకొచ్చారు. "ప్రజలారా! నాకు లభించిన "జాతిరత్న" బిరుదైనా, మీరు నాకు చేసిన ఈ సన్మానమైనా నా ఒక్కడికి మాత్రమే చెందినవి, చెందేవి కావు. నేను " జనమిత్రమండలి" స్థాపించిన నాటి నుండి నేటి వరకు సమాజసేవలో చురుకుగా పాల్గొంటున్న సంస్కరణాభిలాషులైన అభ్యుదయవాదులందరిది. మా మార్గం రాబోయే యువతరానికి మార్గ దర్శకం కాగలిగితే మేం చేస్తున్న కార్యక్రమాలలో పూర్తిగా సఫలీకృతులమయినట్లుగా భావిస్తాం.

ఇకపోతే, నేను ఈ సన్మాన కార్యక్రమాన్ని అంగీకరించడానికి కారణం, కార్యక్రమ నిర్వాహకులు మొదట నా వద్దకు వచ్చినపుడు నన్నో ప్రశ్న వేశారు. "సార్! మీరు రాజకీయాలలోకి వస్తే మీ

సేవలు మరింత వెలుగులోకి వస్తాయి కదా. మరి మీరు ఎందుకని రాజకీయ రంగంలోకి అడుగుపెట్టడం లేదు! ఒక వేళ మీరే రాజకీయ నాయకులైనట్లయితే ఏం చేసేవారు?" అని.

అయితే నేనా ప్రశ్నకు అపుడు సమాధానం చెప్పలేదు. ఇప్పుడు చెబుతున్నాను. ఎందుకంటే ఆ ప్రశ్న ఒకరిద్దరి ప్రశ్న మాత్రమే కాదు. నన్ను చాలామంది ఆ విషయం అడిగారు. ఇంకెందరి మదిలోనో ఆ ప్రశ్న మెదులుతున్నదని నాకు తెలుసు. ఆ ప్రశ్నకు సరైన సమాధానం చెప్పడానికి ఇదే సరైన వేదికగా నేను భావిస్తున్నాను. చెప్పాల్సిన బాధ్యత కూడ నా మీద ఉంది.

నేనే రాజకీయ నాయకుడినైతే జాతి జనుల ఆకాంక్షలూ, ఆశయాలు, ఆదర్శాల సజీవ ప్రతీక అయి రాజ్యాంగాన్ని గౌరవిస్తూ "బహుజన హితాయ బహుజన సుఖాయ" అన్న రాజ్యాంగ సంకల్పాన్ని వమ్ము చేస్తున్న రాజకీయ వాదుల విధానాలను ఎండగడుతూ రాజకీయాల్లో నైతిక విలువలు పెంపొందిస్తాను.

పరాన్న భుక్కుగా మంత్రి పదవులపైనా, శాసన సభ్యత్వాలపైనా బ్రతకను. రాజ్యాంగం ఎంతమంచి దయినా దానిని అనుసరించి సాగాల్సిన వ్యక్తులు ఋజువర్తనలు కాకపోతే ఆ రాజ్యాంగం వల్ల ప్రయో జనం శూన్యం. నాలో ఆ నిజాయితీ పెంపొందించుకుని తోటి రాజకీయ నాయకులలో దానని వ్యాపింప జేస్తాను.

కుళ్లు రాజకీయం పడగనీడలో వున్నరాజ్యాంగానికి ప్రగతిశీల రాజకీయాచరణ ద్వారా రక్షణ కల్పిస్తాను.

"పార్టీ ప్రయోజనాల కన్నా, దేశ ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తాను. నేను ఒక పార్టీకి చెందిన వాడినైనా ఇతర పార్టీల వారిని ద్వేషించను. ప్రజలను కులాలపేర, మతాల పేర విభజించే రాజకీయ వృద్ధులను అనుసరించను.

నేనే రాజకీయ నాకుడినైతే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానే తప్ప సమస్యలను సృష్టించను. రౌడీయిజంలను ప్రోత్సహించే రాజకీయ నాయకులను అనుసరించకుండా శాంతిస్నేహాలను పెంపొందించడానికి కృషి చేస్తాను. పదవుల కోసం, అధికారాల కోసం ప్రాకులాడకుండా ప్రజాసేవకే నా సమయాన్ని కేటాయిస్తాను" ప్రజల నుండి ఒకటే చప్పట్లు. "ప్రజలారా! అజ్ఞానానికి, సకల సమస్యలకు సగభాగం కారణం నిరక్షరాస్యత. కాబట్టి నేనే రాజకీయ నాయుడినైతే నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తాను. ఎన్నో కుటుంబాల పతనానికి కారణమవు తున్న మద్యపానాన్ని వ్యతిరేకిస్తూ, మద్యపాన నిషేద ఉద్యమాలు నిర్మిస్తాను.

నేనే రాజకీయ నాకుడినైతే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానే తప్ప సమస్యలను సృష్టించను. రౌడీయిజంలను ప్రోత్సహించే రాజకీయ నాయకులను అనుసరించకుండా శాంతిస్నేహాలను పెంపొందించడానికి కృషి చేస్తాను. పదవుల కోసం, అధికారాల కోసం ప్రాకులాడకుండా ప్రజాసేవకే నా సమయాన్ని కేటాయిస్తాను" ప్రజల నుండి ఒకటే చప్పట్లు.

"ప్రజలారా! అజ్ఞానానికి, సకల సమస్యలకు సగభాగం కారణం నిరక్షరాస్యత. కాబట్టి నేనే రాజకీయ నాయుడినైతే నిరక్షరాస్యతను నిర్మూలించేందుకు ప్రయత్నిస్తాను. ఎన్నో కుటుంబాల పతనానికి కారణమవు తున్న మద్యపానాన్ని వ్యతిరేకిస్తూ, మద్యపాన నిషేద ఉద్యమాలు నిర్మిస్తాను.

శ్రామిక్ జీవన సౌందర్యానికి సమానమైనది లేనేలేదని ప్రజలకి చాటి చెప్పి ఉత్పత్తుల పెరుగుదలకు ప్రోత్సహిస్తాను.

విద్యకు, సామాజికోత్పత్తిలో తోడ్పడే శ్రమకు సన్నిహిత సంబంధముండేలా చేయాలనే కార్యక్రమాలకు నా వంతు కృషిని అందిస్తాను.

నేనే రాజకీయ నాయకుడినైతే ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతి, లంచగొండి తనాలపై ఉద్యమాలు లేవదీస్తాను" కరతాళధ్వనులు మిన్నుముట్టాయి.

ఆ మొన్న మొల్ల, రుద్రమేది, ఝాన్సీలక్ష్మీభాయి, మొన్నదుర్గాభాయ్ దేశ్‌ముఖ్, సరోజినీనాయుడు అనీబిసెంట్, నిన్న ఇందిరాగాంధీ, క్రామేడ్ స్వర్ణలత, నేడు మేధాపాట్కర్, రమా మేల్కొటే కా॥సంధ్యలు "We are half of the sky" అంటూ ఎలుగెత్తి చాటుతున్నారు. తమ ప్రతిబను నిరూపిస్తున్నారు.

నేనే రాజకీయ నాయకుడినైతే తల్లిగా లాలించి, చెల్లిగా మురిపించి, భార్యగా ప్రేమను కురింపించే మహిళపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరిస్తాను. సాంఘిక దురాచారాలను ఖండిస్తూ మహిళా విముక్తి ఉద్యమాలను సమర్థిస్తాను.

కాని, చివరగా నేను చెప్పేదేమిటంటే నేను ఏనాటికి రాజకీయాలలో ప్రవేశించను. ఎందుకంటే మతాని కొకపార్టీ, కులానికొక రాజకీయపార్టీలు ప్రస్తుతం సమాజంలో ఏర్పడి సామాన్య జనజీవితాన్ని కలుషితం చేస్తున్నాయి. ప్రస్తుత రాజకీయ వ్యవస్థ రొచ్చుగుంటగా మారింది. ప్రజాసేవ చేయడానికి రాజకీయాలు ఒక సాధనం మాత్రమే.

రాజా రామమోహన్ రాయ్, కందుకూరి వీరేశలింగం ఏ రాజకీయ పార్టీకి చెందినవారు కాదు. అలాంటి ఎందరో మహానుభావులు వారందరికీ అభినందనాలు. ఆ మహాపురుషుల బాటలో పయనిద్దాం, పయ నిద్దాం! పయనిద్దాం...

"ఒకే, ఒరే రాంపండు నిద్రలో ఏమిటా పిచ్చికేకలు. లేలే ఏవిట్రా యి కలవరింతలు" తల్లి తట్టిలేపడంతో నిద్రలో కలల్లో విహరిస్తున్న రాంపండు ఇలలొచ్చాడు. కళ్లు నలుముకుంటూ "అం ఇదంతా కలా!" అన్నాడు. "అకలేరా! కలే అయినా ఏవిట్రా ఆ పిచ్చికేకలు" అంది తల్లి సరళ.

"అవి పిచ్చికేకలు కాదమ్మా! భవిష్యత్తుకు వెలుగు రేఖలు" రాంపండు ఆవేశంగా చెప్పాడు.

"ఓహో అలాగా! ఏమిటో ఆ వెలుగు రేఖలు. నాకాస్త చూపించు" అని తల్లి అడగటంతో రాంపండు విజృంభించి తనకొచ్చిన కలను వివరించాడు. అంతా విని సరళ" ఓరే రాంపండు కలలుకగానే సరికాదు, ఆశయాల లోకంలో విహరించగానే అయిపోదు. ఆశయాలు ఆచరణలైనప్పుడు మనిషే దేవుడు కాబట్టి నీవు కలగన్న ఆశయాలను ఆచరించటానికి ప్రయత్నించు. లే, లేచి త్వరగా తయారవ్వు. టిఫిన్ రెడీ చేస్తాను. తిని కాలేజికి వెళుదువుగాని" అని కొడుకు భుజం తట్టి వెళ్లింది. ఆనందంతో మంచం దిగిన రాంపండులో ఇప్పుడు కొత్త ఉత్సాహం, నూతన ఉత్తేజం.